
పొదుపు సంఘాలకు బతుకమ్మ కానుక





జగిత్యాల గోదాంలో నిల్వ ఉంచిన బతుకమ్మ చీరలు

జిల్లాలోని మహిళా సంఘాలు..	
మొత్తం మండలాలు	20
స్వయం సహాయక మహిళా సంఘాలు	14,964
సభ్యుల సంఖ్య	1,73,412
గ్రామైఖ్య మహిళా సంఘాలు	565
మండల సమాఖ్య సంఘాలు	18
జిల్లా సమాఖ్య సంఘం	1
మొత్తం మున్సిపాలిటీలు	5
మెప్మా రిసోర్స్ పర్సన్లు	173
పట్టణ మహిళా సమాఖ్య సంఘాలు	5
స్వయం సహాయక మహిళా సంఘాలు	5,361
సభ్యుల సంఖ్య	58,076

- 'అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరిట చీరలు అందించనున్న సర్కారు
- పంపిణీకి అధికారుల కసరత్తు
- జిల్లాకు చేరిన 2,39,950 చీరలు

జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు చీరలను కానుకగా అందించనుంది. అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చీరలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల వివరాలను అధికారులు సేకరించారు. ఒక్కొక్కరికి ఒక్క చీర ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో అర్హులైన మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయడానికి అధికారులు కసరత్తు పూర్తి చేశారు. జిల్లాలోని మెప్మా, సెర్ప్ సంఘాల మహిళలకు 2,39,950 చీరలను పంపిణీ చేయనున్నారు.

● చేనేత కార్మికులకు ఉపాధి

గత ప్రభుత్వం రేషన్‌కార్డులో పేరున్న ప్రతి మహిళకు డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. ఈ పథకంలో అందించిన చీరలు నాణ్యతగా లేవని మహిళలు వీటిని ధరించడం లేదని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బతుకమ్మ పండుగకు చీరల పంపిణీని నిలిపి వేసింది. దీంతో కొంత వ్యతిరేకత వచ్చిందని భావించిన ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. స్వయం సహాయకసంఘాల మహిళలకు చీరలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు కూడా ఉపాధి దక్కింది. అయితే మొదటి విడత ఒక్కో చీర మాత్రమే ఇవ్వనున్నారు. చీరలను భద్రపర్చే బాధ్యతలను గ్రామీణా భివృద్ధి సంస్థకు అప్పగించారు. వీటిని ఉంచడానికి జిల్లా కేంద్రంలో ప్రత్యేక గోదాంలను ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయికి తరలించనున్నారు. అయితే ఈ చీరలను స్వయం సహాయ సంఘాల మహిళలకు ఎలా ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వం నుంచి సంపూర్ణ మార్గదర్శకాలు రాలేదని తెలుస్తోంది.

● నాలుగు గోదాముల్లో చీరల నిల్వలు..

జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో గల గోదాముల్లో బతుకమ్మ చీరలను నిల్వ చేశారు. జిల్లా కేంద్రంలోని మెప్మా కార్యాలయంలో బీర్‌పూర్, రాయికల్, రాయికల్ మున్సిపల్, జగిత్యాల రూరల్, జగిత్యాల, జగిత్యాల మున్సిపల్ ప్రాంతాలకు చెందిన చీరలు, ధర్మపురి ఎస్టీ హాస్టల్‌లో బుగ్గారం, ధర్మపురి, ధర్మపురి మున్సిపాలిటీ, గొల్లపల్లి, వెల్గటూరు ప్రాంతాలకు చెందిన చీరలు నిల్వ చేశారు. కోరుట్ల మెప్మా కార్యాలయంలో మెట్‌పల్లి మండలం, మెట్‌పల్లి మున్సిపాలిటీ, కోరుట్ల మండలం, కోరుట్ల మున్సిపాలిటీలకు చెందిన చీరలు, జిల్లా కేంద్రం శివారులోని నూకపల్లి న్యాక్ కేంద్రంలో పెగడపల్లి, కొడిమ్యాల, మల్యాల మండలాలకు చెందిన చీరలు నిల్వ చేశారు.

● స్వయం సహాయక సంఘాల సభ్యులకు..

ఈ స్వయం సహాయక సంఘాల్లో 18 ఏళ్ల నిండిన వారికే బతుకమ్మ చీరేలు అందించే అవకాశం ఉంది. వీరంతా - మిగతా 8లో

జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతాం

● కలెక్టర్ బుదుమజ్జి సత్యప్రసాద్



జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్ర భాగాన నిలుపుతామని కలెక్టర్ బుదుమజ్జి సత్య ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు పనులు పూర్తి చేసేలా దృష్టి సారిస్తు న్నామని, అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో ముందుకు వెళ్తున్నామని ఆయన పేర్కొ న్నారు. 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కలెక్టర్ మరిన్ని విషయాలను పంచుకున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

కలెక్టర్ : కొందరు లబ్ధిదారులు ముహూర్తాలు, ఇతర సొంత కారణాల వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం చేస్తున్నారు. జిల్లాలో 1500మంది లబ్ధిదారులు అనాసక్తిని ప్రదర్శిస్తూ ఇందిరమ్మ ఇళ్లు అవసరం లేదని పత్రాలు అందజేశారు. వీరికి కేటాయించిన ఇళ్ల స్థానంలో కొత్త వారిని ఎంపిక చేస్తాం. జిల్లాలో ఇప్పటివరకు 7,556 ప్రొసీడింగ్స్ అందజేశాం. వీటిలో 2,968 ఇళ్లకు ముగ్గు పోశాం. 258 ఇళ్లు వివిధ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో క్రీడా సామాగ్రి కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి కదా?

కలెక్టర్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో క్రీడలను ప్రోత్సహించడంపై దృష్టి సారించాం. ఒక్కో కళాశాలలో క్రీడా సామాగ్రిని గుర్తించి కొనుగోలు చేసేలా ప్రయత్నిస్తాం. క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలు అందుతాయి. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో సైతం రాణించాల్సిన అవసరముంది.

ఆంధ్రజ్యోతి : ఇటీవల విద్యాశాఖలో జరిపిన ఉపాధ్యాయుల సర్దుబాటు వివాదస్పదమవుతోంది కదా..?

కలెక్టర్ : జిల్లాలో విద్యాశాఖలో తాజాగా జరిపిన ఉపాధ్యాయుల సర్దుబాటు వ్యవహారంలో ఎలాంటి వివాదాస్పదం లేదు. అకారణంగా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పరిపాలన పరమైన కారణాల వల్ల ఉపాధ్యాయుల సర్దుబాటు బదిలీ జరిపాం.

ఆంధ్రజ్యోతి: గ్రామ పరిపాలన అధికారుల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై మీ స్పందన ఏంటి?

కలెక్టర్: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో గ్రామ పరిపాలన అధికారుల నియామకం చేపట్టాం. పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి, మెరిట్ ప్రకారం పోస్టింగ్‌లు అందించాం. సొంత నియోజకవర్గంలో జీపీవోలకు పోస్టింగ్ ఇవ్వలేదు. పలువురు జీపీవోలు వివిధ వర్గాలతో ఒత్తిడి తీసుకొని రావడానికి ప్రయత్నించినప్పటికీ సమర్థవంతంగా పోస్టింగ్‌లు ఇచ్చాము. ఉత్తర్వుల ప్రకారం ఆయా జీపీవోలు బాధ్యతలు చేపట్టారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా..?

కలెక్టర్ : జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాం. ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో అవకతవకలపై ఎలాంటి ఫిర్యాదు ఇప్పటి వరకు రాలేదు. ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు. అనవసరమైన చర్చలు చోటుచేసుకుంటున్నాయి.

ఆంధ్రజ్యోతి: జిల్లాలోని మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్ల పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి.. దీనిపై దృష్టి సారిస్తున్నారా..?

కలెక్టర్ : జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లు పనిచేస్తున్నారు. వారి పనితీరుపై అధికారులు ఆయా స్థాయిల్లో పకడ్బందీగా పర్యవేక్షణ జరుపుతున్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కోరుట్లలో ఓ వార్డు ఆఫీసర్‌పై క్రమ శిక్షణ చర్య తీసుకున్నాం.

హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం



హైకోర్టు న్యాయమూర్తి రేణుక యారకు పూల మొక్క ఇస్తున్న కలెక్టర్

జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి రేణుక యారకు శనివారం జగిత్యాలలో ఘన స్వాగతం లభించింది. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో న్యాయమూర్తి రేణుక యారను కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి, ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఆర్‌డీవో మధుసూదన్, డీఎస్పీ రఘుచందర్ భేటీ అయి పలు అంశాలను వివరించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్



మొక్కకు నీరు పోస్తున్న జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి):పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ అన్నారు. శనివారం కల్లెడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏక్ పేడ్ అప్నే మాకే నామ్ పే కార్యక్రమంలో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా అటవీశాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాతుతూ పర్యావరణ అసమతుల్యతతో మానవాళికి ముప్పు పొంచి ఉందన్నారు. ఓజోన్ పొరపై కార్బన్ మోనాక్సైడ్ ప్రభావం పడుతూనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, ప్రధానోపాధ్యాయుడు రమేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అంగన్‌వాడీ, భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు, పాఠశాలల్లో గల కిచెన్ షెడ్, సౌచాలయాల నిర్మాణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్), ఎస్డిఆర్ఎఫ్ నిధులతో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైనా అంగన్‌డీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు. స్థల సేకరణ విషయంలో సమస్యలుంటే గ్రామ సభలల్లో తెలియజేయజేసి పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల శౌచాలయాల నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఆదేశించారు. ఈనెల 21వ తేదీ నుండి దసరా సెలవులు ఉన్నందున అంగన్వాడీ, భవిత సెంటర్ లలో పనులను సెలవులు పూర్తయ్యేలోపు త్వరగా పూర్తి చేయాలన్నారు. మండలాల వారిగా అధికారులు పలు సమస్యలను కలెక్టర్ సత్య ప్రసాద్‌కు తెలుపగా పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డీడబ్ల్యూవో నరేష్, డీఈవో రాము, ఆయా మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

●జగిత్యాల అర్బన్: ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు. శనివారం జగిత్యాల పట్టణంలోని 5,11 వార్డులలో ఆయన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత మంజూరైన ఇళ్ళ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్‌ను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన క్లస్టర్ అధికారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

'జిల్లాలో యూరియా కొరత లేదు'



ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. శనివారం మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల గ్రామాల్లోని ఎరువుల దుకాణాలతో పాటు వెల్లుల్ల గోదాంను ఇన్‌చార్జి ఏవో లావణ్యతో కలిసి తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఈ పాస్ మిషన్, ఎరువుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలని, యూరియా ప్రైవేట్ దుకాణాల్లో, సొసైటీలలో ఉందన్నారు.

డీలర్లు ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రహించాలని, రైతులకు అవసరం ఉన్న ఎరువులు ఇవ్వాలని, వేరే వస్తువలు అంటకట్టకూడదని, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో లావణ్య, ఏఈవో మమత, పలువురు సిబ్బంది ఉన్నారు.

●కోరుట్ల రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎరువుల విక్రయాలను ఈ పాస్ మిషన్‌లో నమోదు చేసి విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధకారి భాస్కర్ ఎరువుల దుకాణదారులు, సింగిల్‌విండో అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని మాదాపూర్ సింగిల్ విండోతో పాటు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగిల్‌విండోలో ఉన్న ఎరువుల వివరాలను పరిశీలించారు. రికార్డుల ప్రకారం నిలువల వివరాలను తనీఖీ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ప్రతి రైతు తప్పని సరిగా పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగమణి, వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, సీఈఓ మహేంధర్‌లు పాల్గొన్నారు.

మెడికల్ షాపులు నిబంధనలు పాటించాలి

● జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్



మెడికల్‌షాపులో తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్

కోరుట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల్లో మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ హెచ్చరించారు. శనివారం కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో మెడికల్ షాపులను డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఆకస్మికంగా తనిఖీలు చేసి నిలువ ఉన్న ఔషధాలను పరిశీలించారు. రికార్డుల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో అనుమానిత మందుల నమూనాలను సేకరించి టెస్టింగ్ నిమిత్తం లాబొరేటరీకి పంపించడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న వైద్యులు రాసిచ్చిన మేరకు ఔషదాల విక్రయాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాలను సీజ్‌చేసి అనుమతులను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

● డీఆర్డీవో రఘువరణ్

8

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్

'ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రభుత్వం మోసం'



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను నమ్మించి మోసం చేస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. జగిత్యాల పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పేదలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. పథకంలో భాగంగా సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న పేదవారు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో వారికి ఇష్టమొచ్చినట్లు ఇల్లు నిర్మించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. 600 చదరపు అడుగుల స్థలం మించి నిర్మాణం చేపట్టిన వారు పేదలు కాద చెల్లింపులను నిలిపివేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితా నుంచి కాంగ్రెస్ నాయకులు, అధికారులు తన పేరును తొలగించి అన్యాయం చేశారని మనస్తాపంతో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లికి చెందిన ఓ లబ్ధిదారుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలిలో కలిసిన గల్ఫ్ ఆశలు

● ఇంటర్వ్యూకు వెళ్లివస్తూ యువకుడి హఠాన్మరణం


ప్రశాంత్(ఫైల్)

గంభీరావుపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం గోరంటాలకు చెందిన ప్రశాంత్(28) గల్ఫ్‌దేశాలకు వెళ్లేప్రయత్నంలో హఠాన్మరణం చెందడం కలిచివేసింది. బతుకు దెరువు కోసం దుబాయి వెళ్లేందుకు ప్రశాంత్ సిద్ధమయ్యాడు. దుబాయి వెళ్లేక్రమంలో ఆ కంపెనీ వారు జగిత్యాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ పాల్గొన్నారు. తిరిగి జగిత్యాలనుంచి గోరంటాలకు వస్తుండగా, ప్రశాంత్ ఛాతీలో నొప్పివచ్చి గుండెపోటుకు గురయ్యాడు. హుటాహుటిన ప్రశాంత్‌ను కరీంనగర్‌కు చికిత్స కోసంతరలించారు. ప్రశాంత్అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. ప్రశాంత్‌కు భార్య, ఏడాదిన్నర కొడుకు ఉన్నారు. మృతుడు ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరుకుటం తిరుపతి, ప్రధానకార్యదర్శి శనిగరం నరేశ్‌వర్మ, స్వామి, శంకర్, రాజు, అనిల్, మల్లేష్ తదితరులు ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించారు.

విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలజిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో శనివారం రాత్రి పోలీస్ అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదుచేసినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. టౌన్‌ఎస్సై రవికిరణ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా భీమారం మండల కేంద్రానికి చెందిన లింగాల దీపక్, లకుమల్ల కార్తీక్ అనే ఇద్దరువ్యక్తులు కారును అతివేగంగా నడుపుతూ పోలీసులపైకి దూసుకువచ్చారు. వారికి డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు చేసే క్రమంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తించారు. టౌన్‌పోలీస్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసినట్లు సీఐ కరుణాకర్ పేర్కొన్నారు.

మల్యాల ఎస్సైపై ఫిర్యాదు

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మల్యాల ఎస్సై నరేష్ కుమార్‌పై కఠినచర్యలు తీసుకోవాలని చొప్పదండి మాజీఎమ్మెల్యే రవి శంకర్ శనివారం ఎస్పీ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశాడు. గంగాధర మండలం హిమ్మత్‌రావు గ్రామానికి చెందిన బండారిశ్రీనివాస్ అనే యువకుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకుగాను ఎస్సై పోలీస్ స్టేషన్‌కు యువకుడిని తీసుకవచ్చి చిత్రహింసలకు గురిచేసినట్లు మాజీఎమ్మెల్యే ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా అట్రాసిటీ కేసు నమోదు చేశారని వివరించారు. రవి శంకర్ వెంట మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ నాయకులు ఐల్నేని సాగర్ రావు, కోరుకంటి రాము తదితరులు ఉన్నారు.



గుట్టుగా గుడుంబా

• రహస్య ప్రాంతాల్లో తయారీ
• పల్లెల నుంచి పట్టణాలకు రవాణా

ఎల్లారెడ్డిపేట/ వీర్నపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని మారుమూల పల్లెల్లో గుడుంబా మళ్లీ గుప్పుమంటోంది. దసరా పండుగతో పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఏ గ్రామంలో చూసినా గుట్టుగా గుడుంబా తయారవుతోంది. గుడుంబాను కట్టడి చేసేందుకు ఆబ్కారీ అధికారులు, పోలీసులు తనిఖీలు ముమ్మరం చేస్తున్నా దందా నడుస్తూనే ఉంది. మద్యం కంటే సారా తక్కువ ధరలకు లభిస్తుండడంతో దినసరి కూలీలు ఎక్కువగా వాడుతున్నారు. రహస్య ప్రాంతాల్లో పగలు, రాత్రంతా సారా తయారు చేస్తున్నారు.

● పెద్ద ఎత్తున బెల్లం, పటిక కొనుగోళ్లు

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని అక్కపల్లి, బుగ్గరాజేశ్వరతండా, దేవునిగుట్టతండా, కిష్టునాయక్ తండా, గుండారం, మద్దిమల్ల, బంజేరు, లొద్దితండా తదితర గిరిజన తండాల్లోని పలువురు రానున్న దసరా పండుగను దృష్టిలో పెట్టుకుని కామారెడ్డి, సిరికొండ, నిజామాబాద్, మాచారెడ్డి, రాచర్లగొల్లపల్లి తదితర పట్టణాల నుంచి సారా ముడి సరుకులైన బెల్లం, పటికను కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు చిన్నపాటి సంచుల్లో నింపుకుని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో తరలిస్తున్నారు. తండాల్లోని శివారు ప్రాంతాల్లో గుడుంబా తయారు చేస్తున్నారు. రహస్య ప్రాంతాల్లో బెల్లం పానకం, ఇప్పపువ్వు పులియ బెట్టి నిల్వ చేస్తున్నారు. వాటి నుంచి బట్టీల ద్వారా సారాను తయారు చేస్తున్నారు. నిత్యం ఆయా గ్రామాల్లో వందల లీటర్ల సారా తయారవుతోంది. అధికారులు దాడులు జరిపి కేసులు నమోదు చేసినా గుడుంబా తయారీ మాత్రం ఆగడం లేదు.

● పట్టణాలకు రవాణా

తండాల్లో తయారవుతున్న సారాను గ్రామాలు, పట్టణాలకు ఎగుమతి చేస్తున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు కామారెడ్డి, సిద్ధిపేట, కరీంనగర్, నిజామాబాద్ పట్టణాలు, పల్లెలకు తరలించి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. స్థానికంగా అమ్మకాలు సాగిస్తున్నారు. లీటరుకు రూ. 100 చొప్పున విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు లభిస్తుండడంతో దినసరి కూలీలు సారాకు ఎగబడుతున్నారు.


బట్టిపై తయారు చేస్తున్న సారా

● దాడులు చేసినా.. ఆగని దందా

మండలాల్లోని పలు గిరిజన తండాల్లో ఎక్సైజ్ అధికారులు, పోలీసులు వరుస దాడులు చేసినా సారా దందా ఆగడం లేదు. ఇటీవల అల్మాస్‌పూర్, కిష్టునాయక్‌తండా, మద్దిమల్ల, భూక్య తండా, గర్జనపల్లి తదితర గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. పక్షం రోజుల్లో 4వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 4 క్వింటాళ్ల ఇప్పపూవు, 200 లీటర్ల సారా, 20 కిలోల పటికను స్వాధీన పర్చుకున్నారు. 16 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు 10 మందిని బైండోవర్ చేశారు.

ప్రత్యేక తనిఖీలను ముమ్మరం చేస్తాం

- శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ, ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్ మండలాల్లోని గిరిజన తండాల్లో తనిఖీలను ముమ్మరం చేస్తాం. దసరా పండుగ నేపథ్యంలో దాడులను నిర్వహించి సారా తయారీని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. బెల్లం అమ్మకాలు సాగిస్తున్న కిరాణ దుకాణాల్లో సోదాలు నిర్వహిస్తాం. కేసులు నమోదు చేయడంతో పాటు తయారీదారులు, విక్రేతలకు అవగాహన కల్పిస్తాం.

పాము కాటు.. ఆసుపత్రికి తరలింపు

జూలపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడుకాపూర్ గ్రామానికి చెందిన అట్ల ఓదెలు అనే వ్యక్తి శనివారం ఉదయం ఇంటి ఆవరణలో ఉన్న పైపులను తీస్తుండగా చేతిపై పాము కాటు వేసింది. దీంతో ఓదెలు అపస్మారక స్థితికి చేరుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వైద్యం కోసం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఓదెలు ఆరోగ్యం మెరుగైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

ఇల్లందకుంట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్లో శనివారం మిస్సింగ్ కేసు నమోదైనట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బూజునూర్ గ్రామానికి చెందిన కనకం అంకుష్ ఈనెల17న హైదరాబాద్‌లోని బంధువుల సంవత్సరీకానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో అంకుష్ భార్య రజిత బంధువుల ఇళ్లలో వాకబు చేసింది. అయినా ఎలాంటి ఫలితం లేదు. ఈ మేరకు రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

కారును ఢీకొన్న ట్రక్కు

మల్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మల్యాల అంగడిబజారు ప్రాంతంలో శనివారం ఆగిఉన్న కారును సిమెంట్, కాంక్రీట్ మిక్సర్ ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం దెబ్బతినగా ఢీకొన్న సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

ఘర్షణలో అడ్డువెళ్లిన వ్యక్తికి కత్తిపోట్లు

కోల్‌సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని కృష్ణనగర్‌లో శనివారం సాయంత్రం సొల్లు కుమారస్వామి అనే వ్యక్తి కత్తిపోట్లకు గురయ్యాడు. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న మీనుగు వేణు, ఫొటో గ్రాఫర్ భాస్కర్ మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. శనివారం వేణు మద్యం మత్తులో భాస్కర్ ఇంటికి వచ్చి గొడవ పడుతుండగా భాస్కర్ తోడళ్లుడు కుమారస్వామి వారించాడు. భాస్కర్‌కు మద్దతు ఇస్తున్నాడనే కోపంతో వేణు కుమారస్వామిపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘర్షణలో వేణుపై భాస్కర్ రాయితో దాడి చేయడంతో అతని తలకు గాయమైంది. గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి క్షతగాత్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుమారస్వామి ఆర్ఎఫ్‌సీఎల్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు.


కత్తిపోటుకు గురైన కుమారస్వామి

దారుణ హత్యకు గురైన మాజీ కౌన్సిలర్


రమేష్(ఫైల్)



మీడియాతో మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

సిరిసిల్ల క్రైం, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని నాంపల్లి నందికమాన్ ప్రాంతంలో మాజీ కౌన్సిలర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్(54) దారుణ హత్యకు గురైన ఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. రమేష్‌కు సన్నిహితంగా ఉండే వ్యక్తులే హత్య చేసినట్లు తెలుస్తోంది. ఈ హత్యకు పాల్పడినవ్యక్తి పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది. సిరిసిల్ల పట్టణం అంబేద్కర్‌నగర్‌కు చెందిన రమేష్‌ను పథకం ప్రకారం శుక్రవారం వెంచర్‌కు పిలిచి హత్య చేసినట్లు తెలుస్తోంది. ఉదయమే ఇంటి నుంచి వెళ్లిన రమేష్‌కు భార్య అనీల సాయంత్రం 3గంటలకు ఫోన్‌చేస్తే స్విచ్‌ఆఫ్ వచ్చినట్లు తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యకు భూ వివాదాలే కారణమని పోలీసులు తేల్చారు. రమేష్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 25ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఇతని భూములపై తరచూ వివాదాలు ఉండడం వల్ల పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. హత్యకు గల పూర్తి కారణాలను త్వరలోనే వెల్లడిస్తామని ఏఎస్పీ వెల్లడించారు. ఆమెవెంట రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పర్మిట్‌రూంలో అంగన్‌వాడీ కోడిగుడ్లపై డీడబ్ల్యూవో విచారణ

హుజూరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌లోని ఓ పర్మిట్ రూమ్‌లో అంగన్‌వాడీ కోడిగుడ్లు ప్రత్యక్షంపై శనివారం డీడబ్ల్యూవో సరస్వతీ విచారణ చేపట్టారు. పట్టణంలోని కరీంనగర్‌రోడ్‌లోని ఓ పర్మిట్‌రూమ్ వద్దకు డీడబ్ల్యూవో సరస్వతీ, ఎక్సైజ్ ఎస్‌ఐ వినోద్, సీడీపీవో సుగుణ, సూపర్‌వైజర్లు వెళ్లారు. అప్పటికే షాపుయజమాని శ్రీనివాస్ దుకాణాన్ని మూసి వెళ్లిపోయాడు. దీంతో డీడబ్ల్యూవో షాపు యజమానిని పిలిపించాలని అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించడంతో శ్రీనివాస్‌ను పిలిపించారు. కోడిగుడ్లు ఎక్కడి నుంచి వచ్చాయని శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. రంగాపూర్ గ్రామం నుంచి వచ్చాయని తెలియడంతో అక్కడి అంగన్‌వాడీ కేంద్రానికివెళ్లి రికార్డులను పరిశీలించారు. ఈ కోడిగుడ్లు రంగాపూర్ అంగన్‌వాడీ కేంద్రం నుంచి వచ్చాయని విచారణ తేలింది. అనంతరం డీడబ్ల్యూవో సరస్వతీ విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది నిర్లక్ష్యంతో అంగన్‌వాడీ కోడిగుడ్లు పర్మిట్‌రూమ్‌లకు వచ్చాయన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధిత అంగన్‌వాడీసిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. హుజూరాబాద్ డివిజన్‌లోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లపై తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది తప్పులు చేస్తే సహించేది లేదన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో సరస్వతి

కాకతీయ కాలువలో ఫార్మాసిస్టు మృతదేహం

చొప్పదండి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్నకొండ శివారులో చిట్యాలపల్లికి వెళ్లే కాలువవంతెన వద్ద కాకతీయకాలువలో జగిత్యాల ప్రభుత్వఆసుపత్రి ఫార్మసిస్టు మృతదేహం లభ్యమయింది. కాలువలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా మృతుడి వద్ద దొరికిన పర్స్, సెల్‌ఫోన్ ఆధారంగా జగిత్యాల తులసీనగర్‌కు చెందిన ఆవారి అమరేందర్(55)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. కాగా మృతుడు శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లోనుంచి వెళ్లిపోగా శనివారం ఉదయం జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేష్ రెడ్డి తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పిడుగు లచ్చమ్మ(80) అనే వృద్ధురాలు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలప్రకారం.. లచ్చమ్మకు కొంతకాలంగా మానసిక స్థితి బాగాలేదు. శనివారం ఉదయం గదిలోకి వెళ్లి ఉరి వేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు సదయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి రూరల్ ఎస్‌ఐ మల్లేష్ తెలిపారు.

సింగరేణి ఉద్యోగి బలవన్మరణం


పవన్‌కుమార్(ఫైల్)

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి కాలనీలో శనివారం తెల్లవారుజామున తప్పెట్ల పవన్‌కుమార్(27) అనేసింగరేణి ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను నివాసం ఉంటున్న క్వార్టర్ బెడ్‌రూం సీలింగ్‌కు ఉరి వేసుకున్నాడు. మృతుడు మహబూబాద్‌జిల్లా మల్యాల గ్రామస్థుడు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో సీనియర్ మైనింగ్ సర్దార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. వివాహ విషయంలో చోటు చేసుకున్న ఘటనలే పవన్‌కుమార్ మృతికి కారణమని తెలుస్తున్నది.

తల్లి మందలించడంతో యువతి ఆత్మహత్య

పాలకుర్తి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో శనివారం వ్యవసాయ బావిలో పడి ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన మొండయ్య అత్త మూడురోజుల క్రితం మృతి చెందింది. మొండయ్యకు కుమారుడు, కూతురు రేగుల కవిత(21) ఉన్నారు. మొండయ్య అత్త మృతిచెంది బాధలో కుటుంబ సభ్యులు ఉండగా శనివారం ఉదయం కవిత సెల్‌ఫోన్‌లో గేమ్ ఆడుతోంది. దీంతో తల్లి మందలించగా క్షణికావేశానికి గురయిన కవిత సమీపంలోని వ్యవసాయ పడిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. తండ్రి మొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్‌ఐ స్వామి తెలిపారు.

అనారోగ్యంతో వివాహిత బలవన్మరణం

పెగడపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన మన్నె నీరజ(40) అనే వివాహిత శనివారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నీరజ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఎన్నిమందులు వాడినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తిచెంది శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త మన్నె మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మేడిపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): భీమారం మండలం పసునూర్ గ్రామంలో విద్యుదాఘాతానికి గురై సత్యనాయక్(51) అనేరైతు శనివారం మృతిచెందాడు. సత్యనాయక్ వరిసాగు చేయగా కోతుల బెడద నుంచి రక్షించుకోవడానికి పొలం చుట్టూ ఇనుప తీగను చుట్టి దానికి విద్యుత్‌కనెక్షన్ ఇచ్చాడు. సత్యనాయక్ పొలం ఒడ్డుపైనుంచి వెళ్తున్న క్రమంలో జారి విద్యుత్‌తీగపై పడ్డాడు. గమనించిన కుటుంబీకులు విద్యుత్ కనెక్షన్ తొలగించి చూసేసరికి మృతిచెందాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడికి భార్య భూమిక, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. మృతుడి భార్య భూమిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన బైక్

● ఇద్దరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం శివారులోని కేసీఆర్‌నగర్ కాలనీ వద్ద కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారి దాటుతున్న ఓ మహిళను శనివారం రాత్రి ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో కేసీఆర్‌నగర్ కాలనీకి చెందిన మహిళ కళావతి, తిమ్మాపూర్ గ్రామంలోని వాహనదారుడు చెక్కల వేణు తీవ్రగాయాలపాలయ్యారు. క్షతగాత్రులను అక్కడున్న వారు ఓ ఆటోలో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వేణు తన బైక్‌పై ఎల్లారెడ్డిపేట నుంచి తిమ్మాపూర్ వైపునకు వెళుతూ రోడ్డు దాటుతున్న మహిళ కళావతిని అతి వేగంగా ఢీకొట్టాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● పోతిరెడ్డిపల్లిలో కార్డన్ సెర్చ్


పోతిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ఏసీపీ మాధవి

వీణవంక, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ మాధవి అన్నారు. వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సెర్చ్‌లో 22 ట్రాక్టర్లు, 18ద్విచక్ర వాహనాలు పట్టుకొని సరైన కాగితాలు లేని వాటికి జరిమానా విధించినట్టు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. మాదక ద్రవ్యాల పట్ల పిల్ల లపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని వయ స్సుకు సంబంధం లేకుండా తీసుకుంటు న్నారని అన్నారు. కార్యక్రమంలో జమ్మికుంటరూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్‌ఐ ఆవుల తిరుపతి, ఇల్లంతకుంట ఎస్‌ఐ క్రాంతి కుమార్, సైదాపూర్‌ఎస్‌ఐ తిరుపతి, జమ్మికుంట ఎస్‌ఐ సతీష్, హుజురాబాద్ ఎస్‌ఐ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం


ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ గోపాల్

మానకొండూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన ఆకుల గోపాల్ అనే ఉద్యోగరీత్యా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కుటుంబంతో నివసిస్తున్నాడు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో ఓ సెల్‌టవర్‌కు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు గోపాల్ ఇంటిపై నుంచి విద్యుత్ అధికారులు విద్యుత్ లైన్‌ను తీసుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న గోపాల్ గోదావరిఖని నుంచి స్వగ్రామానికి చేరుకొని ఇంటిపై నుంచి విద్యుత్ తీగలను తొలగించాలని పలుమార్లు అభ్యర్థించాడు. కాగా జాతీయ రహదారి పనులలో భాగంగా కాంట్రాక్టర్ గోపాల్ ఇంటి వద్ద విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశాడు. ఈ విద్యుత్ స్తంభం నుంచి సెల్‌టవర్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. శుక్రవారం తన ఇంటిపై విద్యుత్‌సరఫరా చేయవద్దని బాధితుడు పనులను అడ్డుకున్నాడు. దీంతో విద్యుత్ అధికారులకు బాధితుడు గోపాల్ మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఈ విషయంపై విద్యుత్ ఏఈ లక్ష్మణమూర్తి, బాధితుడు ఒకరిపై ఒకరు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం సీఐ సంజీవ్ సంఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ తీగలను పరిశీలించారు. ఈ విషయంపై చెంజర్ల ఏఈ లక్ష్మణమూర్తిని వివరణ కోరగా పైఅధికారుల సూచన మేరకు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు.

హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలో పని చేయని ఫ్రీజర్

● కుళ్లిపోయిన మృతదేహం

● ఆస్పత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంధువులు

హుజూరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలోని మార్చురిలో ఫ్రీజర్ పనిచేయకపోవడంతో ఓ మృతదేహం కుళ్లిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి.. శంకరపట్నం మండలం కొత్తగట్టు శివారులో శుక్రవారం ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లారీ డ్రైవర్ కుల్దీప్‌సింగ్ గుండెపోటుతో అక్కడి క్కడే మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలోని మార్చురీకి పోలీసులు తరలించారు. ఈ విషయాన్ని వారి కుటుంబసభ్యులకు తెలపగా, హుటాహుటిన బయలుదేరివచ్చారు. రాత్రి ఫ్రీజర్ పనిచేయకపోవడంతో ఉదయం బంధువులు మృతదేహం వద్దకు వెళ్లగా కుళ్లిపోయి దుర్వాసన రావడంతో వైద్యసిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఫ్రీజర్ టెంపరేచర్ సరిగ్గానే చూపిస్తున్నప్పటికీ టెక్నికల్ ఇష్యూ వల్ల పని చేయలేదు. దీనిపై విచారణ జరిపి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యువతి ఇంటికి నిప్పు అంటించే యత్నం

● యువకుడి అరెస్టు


నిందితుడు శివసాయిని అరెస్టు చేసిన ఎస్‌ఐ రాజన్న

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ఓయువతి ఇంటికి నిప్పు అంటించడానికి యత్నించిన యువకుడిని అరెస్టు చేసినట్లు కరీంనగర్ వన్‌టౌన్ ఎస్సై రాజన్న తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన చెక్కిళ్ల శివసాయికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న 24ఏళ్ల యువతి పరిచయమైంది. శివసాయి తరచూ ఆమెతో ఫోన్‌లో మాట్లాడుతూ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో గతేడాది ఆగస్టులో ఆమె నుంచి రెండుతులాల బంగారు గొలుసును తీసుకున్నాడు. శివసాయి మద్యానికి బానిసగా మారడం, ఏపనీ చేయకపోవడంతో ఆమె దూరంగా ఉంటోంది. దీంతో ఆగ్రహానికి గురైన శివసాయి ఈనెల7నఅర్ధరాత్రి తన స్నేహితుడితో కలిసి యువతి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పెట్రోల్‌పోసి ఇంటికి నిప్పంటించే ప్రయత్నం చేశాడు. పెట్రోల్ వాసనరావడంతో ఆమె కుటుంబ సభ్యులు కేకలువేశారు. దీంతో నింది తుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదుతో శివసాయిని అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని పురాణిపేట ప్రభుత్వపాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిని సస్పెండ్‌చేస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల పాఠశాలనుంచి జగిత్యాల పురాణిపేట పాఠశాలకు ట్రాక్టర్‌లో ప్రమాదకర రీతిలో ఫర్నిచర్‌ను విద్యార్థులతో తరలించడంపై సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అకారణంగా తనను తిడుతూ దాడి చేసినవ్యక్తిపై చర్యలు తీసుకోవాలని చిగురుమామిడి మండలం కొండాపూర్‌కు చెందిన పిల్లి సుజాత శనివారం పోలీస్‌కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. ఈనెల7న కొండాపూర్‌కు చెందిన పిల్లిరమేష్ మద్యం మత్తులో తనను తిడుతూ బండరాయితో దాడి చేశాడంది. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపింది.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ స్వప్నరాణి


విద్యార్థులతో కలిసి సేవ కార్యక్రమాల్లో పాల్గొన్న స్వప్నరాణి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ స్వప్నరాణి సూచించారు. శనివారం హన్మంతుని పేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ స్వప్నరాణి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరకుండా ఉంటాయన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యదర్శి అశోక్, న్యాయవాదులు శరత్‌కుమార్, ఆర్.ఝాన్సీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సదయ్యపాల్గొన్నారు. గౌరెడ్డిపేట బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరహరి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి దీపం ఇల్లాలు

• నేడు భార్యను ప్రశంసించే రోజు



కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్ర జ్యోతి): ఏ ఇంటికైనా దీపం వంటిది ఇల్లాలు. అనాది కాలం నుంచి మన దేశంలో స్త్రీలకు ప్రాధాన్యం ఉంది. సమాజంలో తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహి తురాలిగా పలు పాత్రలను పోషిస్తూ పురుషుని విజయాల వెనుక అద్భుత, అదృశ్య శక్తిగా కుటుంబ, సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్న స్త్రీని సముచితంగా గౌరవించడంతో పాటు ప్రశంసించడం కూడా తప్పనిసరి. ప్రతిఫలం ఆశించకుండా అన్ని పనులు నిర్విరామంగా చేసే ఏ స్త్రీ అయినా ముఖ్యంగా భార్య కోరుకునేది ఒక ప్రోత్సాహం. ఓ మెప్పు కోలు. ఎలా మెచ్చుకుంటారు? ఏమి చేస్తారనేది ముఖ్యం కాదు. హృదయంలో ఎంత చోటిచ్చారనేదే ముఖ్యం. ఈ సంప్రదాయం ఇంటి నుంచే మొదల వ్వాలని భార్యను ప్రశంసించేందుకు ఓ ప్రత్యేక రోజును కేటాయించారు. ప్రతీ యేటా సెప్టెంబరు నెల మూడవ ఆదివారం జరుపుకునే ఈ రోజు భార్య చేసే పనిని గుర్తించడానికి, ఆమె ప్రేమ, మద్దతును అభినందించడానికి ఒక చక్కని అవకాశం.

● భార్యను అభినందించడానికి పలు మార్గాలు..



పలు అంశాలతో కూడిన నిజమైన హృదయ పూర్వక లేఖ రాయాలి. బాధ్యతలు లేని విశ్రాంతితో గల ఓ రోజును కేటాయించాలి. ఆమె ఇష్టాలకనుసారంగా ఒక రోజును ప్లాన్ చేయాలి. పలు రంగాల్లో రూపాతీతమైన ప్రశంస చేయాలి. ఆలోచనాత్మక హావభావాలను ప్రకటించాలి. ఆమె చెప్పే మాటలు శ్రద్ధగా వినాలి. ఆమె చేసే పనులకు ధన్యవాదాలు చెప్పాలి.

● నేపథ్యం...

ఈ దినోత్సవం 2006లో అమెరికాలో ప్రారంభమైంది. పిల్లలు లేని భార్యలను గౌరవించడం లక్ష్యంగా ఉన్నా కాలక్రమేణా దీన్ని భార్యలను ప్రశంసించే రోజుగా సార్వజనీనం చేశారు. దీంతో భావోద్వేగ సంబంధాలు బలపడి భాగస్వాములిద్దరికీ ఆనందం పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

● భార్యా భర్తలు హాయిగా జీవించాలి..

ప్రతీ నిత్యం కజ్జాలు, పోట్లాటలతో కాకుండా ప్రేమ, సహనం, అవగాహనతో భార్యా భర్తలు హాయిగా జీవించాలి. కేవలం అవగాహనా రాహిత్యం, ఆధిపత్య పోరుతో ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. పంచాయితీలు, పోలీసు స్టేషన్లు, కోర్టుల వరకు వ్యవహారాలు చేరి సమాజంలో విలువ లేకుండా పోతున్న కుటుంబాలను మనం చూస్తూనే ఉన్నాం. దీనికి పరస్పరం తెలియకుండా చేసుకునే ప్రశంస, ఉమ్మడి కుటుంబ జీవన విధానాలే ఉత్తమ కుటుంబ సౌధానికి పునాదులు. మరి ఇంకేం! భార్యలను ప్రశంసించి, ఓ నవ్వు రువ్వుతూ ఆనందమయ సంసార

ఖని బస్టాండ్ నుంచి బీదర్‌కు ప్రత్యేక బస్సు

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని బస్టాండ్ నుంచి కర్ణాటకలోని బీదర్‌కు ఈ నెల 23న సూపర్ లగ్జరీ సర్వీస్‌ను నడిపిస్తున్నట్టు డిపో మేనేజర్ నాగభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వీస్ 23న రాత్రి 9గంటలకు బయలుదేరి 24న ఉదయం బీదర్‌కు చేరుకుని బీదర్‌లోని శ్రీక్షేత్ర ఝరాణి, నర్సింహస్వామి దర్శనం, రేచింతల్‌లోని వరసిద్ధి వినాయకుని దర్శనం అనంతరం ఝరాసంగంలోని శ్రీకేతకీ సంగమేశ్వర స్వామి దర్శనం చేసుకుని 24న రాత్రి గోదావరిఖనికి చేరుకుంటుందన్నారు. ఈ సర్వీస్‌కు చార్జి పెద్దలకు 1,600 రూపాయలు, పిల్లలకు 1,250 రూపాయలుగా నిర్ణయించినట్టు, వివరాలకు 7013504982, 7382847596 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహిళ అదృశ్యం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని రాంనగర్‌కు చెందిన మంజుల అనే మహిళ రెండు రోజుల నుంచి కనపడకుండా పోయిందని రెండో టౌన్ పోలీసులు తెలిపారు.

ఆమె ఆరోగ్యపరిస్థితి సరిగా లేనందున ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. మంజులను గుర్తించినవారు టూటౌన్ సీఐ 8712670762నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

దక్షిణ భారత అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


రాష్ట్రస్థాయి అండర్-19 ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా బాలుర జట్టు, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన తాటిపల్లి బాలికల గురుకుల విద్యార్థులు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విధ్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సరితాదేవి, ఉపాధ్యాయులు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దక్షిణభారత అథ్లెటిక్స్ పోటీలకు కరీంనగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో డి రణధీర్‌చరణ్, కె స్వామి ప్రతిభ చాటారు. ఈనెల 23 నుంచి 25 వరకు గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు. అండర్-18 విభాగంలో ఐదు వేల మీటర్ల రేస్‌వాక్‌లో డి రణధీర్‌చరణ్, అండర్-20 విభాగంలో జావెలిన్‌త్రోలో కె స్వామి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ రెండువేల రూపాయలు అందించి అభినందించారు.

● రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు..

మల్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తక్కళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన యం లతిక అనే విద్యార్థిని తైక్వాండో అండర్-14 విభాగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం. జి శాంతిరాజు, పీడీ అంకం శేఖర్ తెలిపారు. ఎ విష్ణువర్ధన్ అండర్-17, యం లతిక అండర్-14 విభాగంలో నిర్వహించిన చెస్ పోటీల్లో జగిత్యాల జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

● జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు పీఈటీ మధులిక తెలిపారు.

● రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు విద్యార్థిని..

జగిత్యాలరూరల్ (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న పేరాల కృష్ణక అనే విద్యార్థిని ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి చెస్ క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ సరితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, పీడీలు వినీత్, అజీమ్, ఉపాధ్యాయులు అభినందించారు.

● ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలకు స్పందన

కరీంనగర్ స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): జూనియర్ కళాశాలల్లో క్రీడా సమాఖ్య అండర్-19 ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి బాలుర ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన పోటీలకు 98 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి మధు జాన్సన్ క్రీడలను ప్రారంభించారు. ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి అండర్-19 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక చేశారు. పీడీలు, కోచ్‌లు చందు, బి రాజశేఖర్, బానోత్ రాజు, అంజయ్య, సురేష్, రాజు నాయక్, విజయ్ వలీపాషా, సతీష్, పి అనూష్, సయ్యద్ సబీ, తదితరులు పాల్గొన్నారు.


రణదీర్‌చరణ్‌ను అభినందిస్తున్న జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్

కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం సరైన మార్గం

- హైకోర్టు జడ్జి శ్రీనివాస్‌రావు

కరీంనగర్ లీగల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం సరైన మార్గమని హైకోర్టు న్యాయమూర్తి, గవర్నర్ల బోర్డు, మధ్యవర్తిత్వం, మధ్యవర్తిత్వ కేంద్రం హైదరాబాద్ సభ్యుడు జె శ్రీనివాస్‌రావు అన్నారు. మధ్యవర్తిత్వంపై జిల్లావ్యాప్తంగా 90 మంది న్యాయవాదులకు ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ సమయంలో పరిష్కరించవచ్చని, దీంతో న్యాయస్థానాలపై భారం తగ్గుతుందని అన్నారు. కక్షిదారులకు డబ్బు, సమయం వృథా కాకుండా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కక్షిదారు లకు మధ్యవర్తిత్వంపై వివరించారు. మధ్యవర్తిత్వం ద్వారా తమ కేసు పరిష్కారం కాకపోతే తిరిగి చట్ట ప్రకారం న్యాయస్థానంలో ఆ కేసును పరిష్కరించుకోవచ్చన్నారు. శిక్షణ పొందిన న్యాయవాదులు మధ్యవర్తిత్వం ద్వారా కేసును విజయవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన న్యాయవాదులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మెంబర్, సెక్రెటరీ సీహెచ్ పంచాక్షరి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె శివకుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె వెంకటేశ్, స్థానిక న్యాయమూర్తులు పాల్గొన్నారు.

రాజన్న సేవలో జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా


డీజీ సౌమ్య మిశ్రకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారిని జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా శనివారం దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి విచ్చేసిన ఆమెకు పోలీసుల గౌరవ వందనం సమర్పించారు. అర్చకులు, వేదపండితులు స్వాగతం పలికారు. స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రం, అమ్మవారి వస్త్రంతో పాటు రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. వారివెంట జైళ్లశాఖ డీఐజీ సంపత్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి, ఎస్సై ఎల్లగౌడ్, ఆర్ఎస్ఐ రాజు, ఆలయ సూపరింటెండెంట్ నరేందర్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

శ్రీరాంసాగర్‌కు 2.13 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్‌కు వరద నీరు రావడం శనివారం కొనసాగింది. 39 గేట్లు పైకి ఎత్తి 1,97,010 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరిలోకి వదులుతున్నారు. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 2,13,285 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

శ్రీపాద ఎల్లంపల్లికి 2.52 లక్షల క్యూసెక్కులు..

పెద్దపల్లి (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి శనివారం సాయంత్రం వరకు 2,52,397 క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. దీంతో గోదావరిలోకి 21 గేట్ల ద్వారా 2,21,130 క్యూసెక్కుల నీటిని వదిలి పెడుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 20.092 టీఎంసీల నీళ్లు ఉన్నాయి.

మిడ్ మానేరుకు ఏడు వేల క్యూసెక్కులు..

బోయినపల్లి (ఆంధ్రజ్యోతి): శ్రీ రాజరాజేశ్వర జలాశయనికి(మిడ్ మానేరు) ప్రాజెక్టుకు శనివారం 7000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. పూర్తిస్థాయి నీటిమట్టం 318 మీటర్లకు గాను ప్రస్తుతం 317.89 సామర్థ్యం 27.55 టీఎంసీలకు గాను 27.273 టీఎంసీల మేరకు నీరు నిల్వ ఉంది.

అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నిలిచిన ఎత్తిపోతలు

ఇల్లంతకుంట (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నీటి ఎత్తిపోతలను అధికారులు శనివారం నిలిపివేశారు. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో ప్రస్తుతం 3.29 టీఎంసీల నీరు ఉంది. గత నెల19న నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోశారు.

నిలకడగా ఎల్ఎండీ నీటి మట్టం

తిమ్మాపూర్ (ఆంధ్రజ్యోతి): దిగువ మానేరు జలాశయంలోకి వస్తున్న నీటి నిల్వలు తగ్గుతుండటంతో ఎల్ఎండీలో నీటి మట్టం నిలకడగా కొనసాగుతోంది. ఎల్ఎండీ పూర్తి నీటి సామర్థ్యం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 23.645 టీఎంసీల నీరునిల్వ ఉంది. ఎల్ఎండీలోకి ఇన్‌ఫ్లో తగ్గుతుండటంతో శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఎల్ఎండీ రెండు గేట్లు మూసి నాలుగు గేట్ల నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

రాజన్న ఆలయానికి పండుగ శోభ

- ఆలయంలో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు


విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్న రాజన్న ఆలయం, ఆలయ ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద పండుగశోభ నెలకొంది. శనివారం రాత్రి విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. దేవినవరాత్రోత్సవాలు, బతుకమ్మ సంబరాలను పురష్కరించుకుని రాజన్న ఆలయ ప్రాంగాణాన్ని విద్యుత్ దీపాలతో అందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి పట్టణానికి చెందిన మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని ఆలయానికి తరలివచ్చారు.

ఆలయ ప్రాంగాణంలోని విద్యుత్ దీపాల అలంకరణలో బతుకమ్మ పాటపాడుతూ కోలాటం ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఆలయానికి బతుకమ్మ ఆడేందుకు వచ్చిన మహిళలు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

● వైభవంగా మహాలింగార్చన

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం మహాలింగార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రిని పురష్కరించుకుని స్వామి వారికి ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పరివార దేవతార్చనలు సాయంత్రం ఆలయంలో మహాలింగార్చన ఘనంగా చేపట్టారు. లింగాకృతిలో దీపాలను వెలిగించి వేదమంత్రోచ్చరణలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.


రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా లింగార్చన పూజలు చేస్తున్న అర్చకులు

● ధర్మపురిలో..

ధర్మపురి (ఆంధ్రజ్యోతి): మాస శివరాత్రి పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఆలయ వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కు మార్‌శర్మ ఆధ్వర్యంలో స్థానిక వేదపండితులు మహాలింగార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పనతుల వెంకటరమణశర్మ, మదు శంకర్‌శర్మ, మదు రామశర్మ, జనుమంచి రాములు శర్మ, కొరిడె శంకర్‌శర్మ, పెండ్యాల చంద్రశేఖర్‌శర్మ, పెండ్యాల రాజేష్ శర్మ, అర్చకులు ద్యావళ్ల సాయికుమార్, ద్యావళ్ల విశ్వనాథ్‌శర్మ, బొజ్జ రాజగోపాల్‌శర్మ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో డిస్కమ్స్ పోటీల్లో రన్నరప్‌గా కరీంనగర్ సర్కిల్



బ్యాడ్మింటన్ రన్నరప్ ట్రోఫీని అందుకుంటున్న కరీంనగర్ సర్కిల్ జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్, చెస్ పోటీల్లో కరీంనగర్ సర్కిల్ రన్నరప్‌గా నిలిచింది. ఈ నెల 18, 19, 20 తేదీల్లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో 27 జట్లు తలపడ్డాయి. ఫైనల్‌లో వరంగల్ జట్టుపై పోరాడి ఓడిన కరీంనగర్ సర్కిల్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. చదరంగం పోటీల్లో 15 జట్లు తలపడగా ఫైనల్‌లో హైదరాబాద్ కార్పొరేట్ ఆఫీస్ జట్టుతో పోరాడి ఓడిన కరీంనగర్ సర్కిల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. కరీంనగర్ జట్టుకు జీఆర్ఐడీ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ జి సంపత్ కుమార్ ట్రోఫీలను ప్రదానం చేశారు. కరీంనగర్ సర్కిల్ బ్యాడ్మింటన్ జట్టులో పి రామ్మోహన్‌రావు, సీహెచ్ సంపత్, జి శ్రీనివాస్, షేక్ అహ్మద్, బి శ్రీకాంత్, పి రోహిత్‌రెడ్డి, చదరంగం జట్టులో ఎం నాగరాజు, ఎం చంద్రకిరణ్, సీహెచ్ శ్రీకాంత్, ఎస్ రాజ్‌కుమార్, ఓ రాజు పాల్గొన్నారు.

12ఏళ్ల క్రితం జారీ చేసిన..

ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ రద్దు

కోల్‌సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కుటుంబసభ్యుల వివరాలను దాచిపెట్టి రామగుండం రెవెన్యూ అధికారులు జారీ చేసిన తప్పుడు ఫ్యామి లీ మెంబర్ సర్టిఫికెట్‌ను ఆర్డీవో బీ గంగయ్య రద్దు చేశారు. ప్రొసీడింగ్ సీ2/2996/2025 ద్వారా ఆదేశాలు జారీ చేశారు. గోదావరిఖని మేదరిబస్తీకి చెందిన వేరుకొండ కొమురయ్య విజయనిర్మల సామిల్ పేర వ్యాపారం నిర్వహించేవారు. 2013లో అతడు మరణించాడు. అతనికి భార్య ఎల్లమ్మతో పాటు నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. ఇందులో ఒక కుమార్తె మంజుల పేరు లేకుండానే భార్య ఎల్లమ్మ పేర తహసీల్దార్ 2013 డిసెంబరు 31న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేశారు. కుమారుడు శ్రీనివాస్, మిగతా ముగ్గురు సోదరీమణులు, తల్లి అంగీకారం ఉందంటూ సామిల్ లైసెన్స్‌ను తన పేరుపై మార్చుకున్నాడు. కొన్ని సంవత్సరాల తరువాత ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో తన పేరు లేకుండా జారీ చేశారని బయట పడడంతో కుమార్తె వేరుకొండ మంజుల సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు ఈ ఏడాది మే 9న దరఖాస్తు చేసుకొంది. దీనిపై కలెక్టర్ రామగుండం తహసిల్దార్‌తో విచారణ జరిపించారు. వేరుకొండ మంజుల స్టడీ సర్టిఫికెట్లు, క్షేత్రస్థాయి విచారణ తరువాత కలెక్టర్‌కు నివేదించారు. ఈ మేరకు సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆర్డీఓకు సూచించారు. దీంతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. అలాగే మంజులను ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కాగా, సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు, ఆస్తుల వివాదాల నేపథ్యంలో కొందరు ఫ్యామిలీ మెంబర్లు మాత్రమే సర్టిఫికెట్‌లో చేర్చి జారీ చేస్తున్నారనే విమర్శలున్నాయి. పూర్తిస్థాయి విచారణ చేయకుండా సర్టిఫికెట్లు జారీ చేయడంపై గతంలోనూ వివాదాలు జరిగాయి. ఇప్పుడు 12ఏళ్ల క్రితం జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ రద్దుకావడం చర్చనీయాంశమైంది.

అటవీ అధికారులను నిర్బంధించిన గ్రామస్థులు

- అటవీ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదని నిరసన


ఫారెస్ట్ అధికారులను నిర్బంధించిన గ్రామస్థులు, గ్రామస్థులతో మాట్లాడుతున్న పోలీసులు

రుద్రంగి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అటవీ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో అటవీశాఖ అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. అటవీ భూమిలోని నీలగిరి చెట్లను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేయడంతో శనివారం అధికారులు పరిశీలించారు. విచారణ కోసం ఫారెస్ట్ అధికారులు, పోలీసులు గ్రామపంచాయతీ వద్దకు చేరుకోగా గ్రామస్థులు ఎఫ్ఆర్‌వో ఖలిలోద్దీన్, ఫారెస్ట్ అధికారులను గ్రామపంచాయతీలో నిర్బంధించారు. చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు మూడు గంటల పాటు యువకులు, గ్రామస్థులు ఆందోళన చేయడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సీఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడి వారి డిమాండ్‌ను జిల్లా ఫారెస్ట్ అధికారి బాలామణికి తెలిపారు. అన్యాక్రాంతమైన భూముల్లో వెంటనే ప్లాంటేషన్ చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

రామగుండం ఎన్టీపీసీకి సీఐఐ ఎనర్జీ ఎక్సలెన్స్ అవార్డు


అవార్డు అందుకుంటున్న ఎన్టీపీసీ అధికారులు

జ్యోతినగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీకి ప్రతిష్ఠాత్మక కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ఎనర్జీ ఎక్సలెన్స్ 2025 అవార్డు లభించింది. నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలలో సమర్థవంతంగా పనిచేసినందుకు రామగుండం ప్రాజెక్టుకు అవార్డును ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు ఎం వంశీకృష్ణ, జి కృష్ణ, సచిన్ బైవార్ అవార్డును అందుకున్నారు. అధికారులను, ఉద్యోగులను ప్రాజెక్టు ఈడీ చందన్ కుమార్ సామంత అభినందించారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు







జగిత్యాల ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో అదనపు కలెక్టర్ లత, కుమ్మరిపల్లిలో బతుకమ్మ వేడుకల్లో మంత్రి అడ్లూరి సతీమణి కాంతాకుమారి, జగిత్యాలలో వేడుకల్లో అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక శివవీధి, కృష్ణానగర్‌లో గల అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో బతుకమ్మ వైభవ్ పేరుతో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాలలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజితరావు, డైరెక్టర్‌లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక జ్యోతి హైస్కూల్ ఐఐటీ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరిచరణ్‌రావు మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు శ్రీధర్‌రావు, అజితరావు, మౌనికరావు పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక సూర్యగ్లోబల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు పోషకులు ఈ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. బతుకమ్మను అందంగా పేర్చి తీసుకువచ్చిన పోషకులకు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు చీరెలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక మిషన్ కాంపౌండ్‌లో గల స్లేట్ హై స్కూల్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, డైరెక్టర్‌లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మీ, ఇంచార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక కృష్ణానగర్‌లో గల ది గ్రావిటీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంధ్యారాణితో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ బీఎస్ లతతో పాటు విద్యార్థినులు, అధ్యాపకురాళ్లు పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ బతుకమ్మ పండగ ప్రకృతి సంపదను కాపాడుకునే పండగగా తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ (ఎస్ఎస్ఎస్ఎం) పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేందర్, శ్రీనివాస్, సందీప్‌రావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

●**జగిత్యాల అర్బన్:** పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల తపోవన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనుమల్ల శ్యాం, కల్చరల్ ఇన్చార్జి దూడ రాజేష్ పాఠశాల విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

●**జగిత్యాలరూరల్:** జగిత్యాల మండలం తిప్పన్నపేట, రూరల్ మండలం పొలాస ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు రంగు, రంగు పూలతో బతుకమ్మలను పేర్చి చప్పట్లతో, కోలలతో బతుకమ్మను ఆడారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుచరిత, కల్లెడ ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**కోరుట్ల:** పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలో శనివారం ముందస్తూ బతకమ్మ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని సరస్వతి శిశుమందర్, గౌతమ్ మాడల్, కేరళ ఇంగ్లీష్ మీడియా పాఠశాలలో ముందస్తూ బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**ధర్మపురి:** ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఆంగ్లోవేదిక్ కాన్వెంట్ హైస్కూల్, కేరళ ఇంగ్లీష్ మీడియం, శ్రీవాణి విద్యాలయం, ఏసీఈ హైస్కూల్, నేరెళ్ల అరబిందో కాన్వెంట్ హైస్కూల్, చైతన్య భారతి హైస్కూల్, ధర్మపురి ప్రభుత్వ (బాలికల), బాలుర, పెద్దనక్కలపేట ఎస్ఎస్ మాడల్ స్కూల్, మగ్గిడి మాడల్, స్కూల్ చెందిన విద్యార్థులకు రక రకాల పూలతో అందంగా బతుకమ్మలు పేర్చారు. అనంతరం గ్రామ వీధుల గుండా పాటలు పాడుతూ ఊరేగింపు జరిపారు. కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్లు సంగనభట్ల దినేష్, చిలువేరి శ్యాంసుందర్, డైరెక్టర్స్ గట్ల శ్రీనివాస్, జాజాల రవీందర్, ప్రిన్సిపాల్స్ చిలువేరి నాగశ్వేత, తోట శంకర్, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, సంగనభట్ల సంతోషి, పద్మ, కొలిచాల శ్రీనివాస్, మెండ్యాల మహేందర్, చల్ల శ్రీనివాస్, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

●**రాయికల్:** మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మైతాపూర్, అల్లీపూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఇటిక్యాల మోడల్ స్కూల్, ఆలూరు మండల పరిషత్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాల, ప్రగతి హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, గ్రీన్‌వుడ్ పాఠశాల, విజ్డమ్ హైస్కూల్‌లలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, సీమలదారి సదాశివ్, పొరండ్ల కిరణ్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు మచ్చ గంగాధర్, బాలె శేఖర్, జె.తిరుపతి రావు, మిట్టపల్లి మహేష్ రెడ్డి, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**పెగడపల్లి:** మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, హైస్కూల్, మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థినిలు, ఉపాధ్యాయినిలు అందంగా పేర్చిన పూల బతుకమ్మలను తీసుకొచ్చి ఆయా పాఠశాలల్లో ఆడి పాడి పండుగ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. ఉత్సవాలలో ఎంఈవో సులోచన, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**కొడిమ్యాల:** మండల కేంద్రంలోని విజ్‌డమ్, విద్యాభారతి విద్యాసంస్థల్లో, విన్నర్స్ ఇంగ్లీష్ పాఠశాలలో, మండలంలోని చెప్యాల పాఠశాలలో శనివారం ముందస్తు బతు కమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమానులు అశోక్, అరవింద్ పాల్గొన్నారు.

●**మల్యాల:** మండలంలోని లాస్య, వాగ్దేవి, ఎస్‌జీఆర్ పాటశాలలు, నూకపల్లి వీఆర్‌కె ఫార్మసీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సుస్మ, నరేశ్‌కుమార్, అనిల్, కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

●**వెల్గటూర్:** బతుకమ్మ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి పేర్కొన్నారు. మండలం లోని కుమ్మరిపల్లి మాడల్‌స్కూల్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. దుర్గా మాత వేష ధారణ వేసిన విద్యార్థినిలను అభినందించారు. వెల్గటూర్‌లోని బ్రిలియంట్ మాడల్ స్కూల్, విజ్ఞాన్ కిడ్స్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్‌లు కృష్ణప్రసాద్, సంతోష్ కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

●**కథలాపూర్:** మండలంలోని పోసానిపేట, పోతారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం విద్యార్థినిలు ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కళాదార పాఠశా లలో విద్యార్థినిలు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో హెచ్ఎంలు గుండేటి రవి, కె. శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషహరిప్రసాద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**భీమారం:** మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బతుకమ్మలను అలంక రించి, ఆట, పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పల్లికొండ గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నేరెళ్ల అరబిందో కాన్వెంట్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



భీమారంలోని సిద్ధార్థ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

పొదుపు సంఘాలకు బతుకమ్మ కానుక

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వం అందించే రుణాలను పొంది ప్రతి నెలా క్రమం తప్పకుండా చెల్లిస్తూ ఉంటారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. మార్కెట్‌లో ఒక్కో చీర సుమారు రూ.800లకు లభ్యమయ్యే వాటిని మహిళలకు పంపిణీ చేయాలని భావిస్తున్నారు. రెండు రకాల సైజుల్లో 6.5 మీటర్లు, 9 మీటర్ల చీరలు అందుబాటులో ఉంచినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం విశేషం. చీరల పంపిణీతో మహిళల గౌరవాన్ని పెంచడంతో పాటు చేనేత రంగానికి చేయూత అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంటోంది. డ్రెస్ కోడ్‌లో భాగంగా అన్ని ఒకే రంగుతో ఒకే విధంగా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొదట రెండు చీరలు ఇవ్వాలని భావించినప్పటికీ ప్రభుత్వం ఒక చీర అందించనున్నట్లు సమాచారం.

ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ

-రఘువరన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి



దసరా నాటికి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే బతుకమ్మ చీరలు జిల్లాకు చేరుకున్నాయి. వీటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోదాముల్లో భద్రపరిచాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేస్తాం.

ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

-డీఆర్డీవో రఘువరన్

వెల్గటూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా పంచాయితీ అధికారి మధన్‌మోహన్ లు హెచ్చరించారు. శనివారం వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల స్థాయి ప్రజా వేదిక నిర్వహించారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి మండల పరిధిలోని 30 గ్రామ పంచాయతీల పరిధిలో 1442 పనులకు గాను సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన అంశాలను ప్రజావేదికలో చదివి వినిపించారు. మండలంలోని గ్రామాలలో మస్టర్ల నిర్వహణలో లోపాలు, ఈఎంఎంఎస్ సాఫ్ట్వేర్ హాజరు పద్ధతిలో లోపాల మూలంగా తేలిన రూ. 25,856 జరిమానాలు, రికవరీల రూపంలో చెల్లించాలని ఆదేశించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గోపిక జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో కూలీలకు తగిన పనులు కల్పించాలని, పండుగ లోపు వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి, విజిలెన్స్ అధికారి దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో కృపాకర్, ఎండపల్లి ఎంపీడీవో నరేష్, ఏపీవో అనిల్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ప్రయోజనం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీపై తీసుకున్న తగ్గింపు నిర్ణయంతో పేదలకు ప్రయోజనం కలుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు అన్నారు. పట్టణంలోని స్థానిక జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీ 140కోట్ల భారత ప్రజలకు దీపావళి కానుకగా జీఎస్టీ పన్నులను తగ్గింపు చేస్తున్నారని ఈ తగ్గిన పన్నులు సెప్టెంబరు 22 నుంచి అమలు అవుతాయన్నారు. జీఎస్టీ పన్నులు తగ్గించినందుకు గానూ జగిత్యాల జిల్లా బీజేపీ పార్టీ, ప్రజల పక్షాన ప్రధాని నరేంద్రమోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ బాధ్యులు వడ్డేపల్లి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, పెద్ద గంగారాం, జుంబర్తి దివాకర్, నుంకేటి ధశరథరెడ్డి, సాంబారి కళావతి, దొనికెల నవీన్, సుంచు సురేష్, పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి రాజు, గంగుల కోమురెల్లి తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : శ్రమదాన కార్యక్రమాలతో పరిసరాలను శుభ్ర పరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవీంధర్ అన్నారు. శనివారం పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అశోక్, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో శ్రమదానం నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు.

సమాజ సేవతోనే గుర్తింపు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవతోనే గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. శనివారం పట్టణంలోకి కల్లూర్ రోడ్డులోని గడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐలు గడ్డమీది లహరి-సునిల్ కుమార్ దంపతుల వారివారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్‌ను బహూకరించంగా కమీషనర్ రవీందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కోమ్ముల జీవన్ రెడ్డి, ఏలేటి లక్ష్మారెడ్డి, నల్ల గంగాధర్, గుంటుక సురేష్ బాబు, అడెపు మధు, అల్లాడి ప్రవీణ్, పోతని ప్రవీణ్, అజయేందర్ రావు, మంచాల జగన్, నరేందర్, పిడుగు గుణాకర్ రెడ్డి, పడాల నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

జగిత్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే హంగామా జరిగింది. కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు, సీనియర్ విద్యార్థులు జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్ ఫ్రెషర్స్ సెలబ్రేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కొట్టాల తిరుపతి పాల్గొన్నారు.

గంభీర్‌పూర్ విద్యార్థికి మెడిసిన్ సీటు

కథలాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంభీర్‌పూర్‌కు చెందిన మందల మూర్తి అనే విద్యార్థికి గాంధీ మెడికల్ కళాశాలలో మెడిసిన్ (ఎంబీబీఎస్) సీటు లభించింది. ఎంసెట్‌లో 249 ర్యాంకు సాధించిన మూర్తికి మెడిసిన్‌లో సీటు రావడం పట్ల గ్రామస్థులు అభినందించారు.

త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు త్వరలోనే హెల్త్‌కార్డులు రాబోతున్నాయని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద రావు, యాల్ల అమర్నాథ్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వఉన్నత పాఠశాల (బాలికల)లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీలత పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ బాధ్యులు రజిత, విద్యాదేవి, పద్మ, సంజీవరెడ్డి, మల్లిఖార్జున్‌తో పాటు పాఠశాల హెచ్ఎం షేక్ చాంద్ తదితరులున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కథలాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దుంపెట పాఠశాలకు చెందిన పలువురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా శనివారం గ్రామస్థులు సత్కరించారు. చంద్రమౌళి, పద్మలత అనే ఉపాధ్యాయులను సన్మానించారు. మండల ఎస్టీయు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నల్ల రాజ్‌కుమార్‌ను సత్కరించారు. మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, ఓంకార్ ఉన్నారు.

నియామకం

మల్యాల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండల యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మద్దుట్లకు చెందిన చెట్‌పల్లి నరేశ్ నియమితులయ్యాడు. ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనందరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకం సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్‌కు నరేశ్ కృతజ్ఞతలు తెలిపాడు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వస్త్‌నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రత్యేక వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధి ప్రత్యేక నిపుణులు డాక్టర్ రమేష్ ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తహసీల్దార్ వరప్రసాద్, మండల వైద్యధికారి హరీష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్రీనివాస్, డీపీవో రవీందర్, సీహెచ్‌వో విజయభాస్కర్ పాల్గొన్నారు.

●**కథలాపూర్:** మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గైనాకలాజిస్టు విజయలక్ష్మీ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి సింధూజ, ఆయుష్ డాక్టర్ రజిత, హెచ్ఈవో శ్రీధర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'సాయి జీనియస్'లో ఎల్లో డే వేడుకలు

కోరుట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్‌లో ఎల్లో డే వేడుకలను నిర్వహించారు. ముందస్తు బతుకమ్మ వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎల్లోడ్రెస్ ప్రదర్శనను నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు అందజేత

కొడిమ్యాల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కొత్తూరి మహేష్ క్రికెట్ టీం సభ్యులు 15 మంది శనివారం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ టీషర్టులను అందించారు. టోర్నమెంట్ నిర్వహకులకు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

కోటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

వెల్గటూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలం లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ హుండీని శనివారం లెక్కించారు. హుండీ ఆదాయం ఆరు నెలలకు గాను రూ.3,59,553 ఆదాయం లభించినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కాంతారెడ్డి, ఆలయ చైర్మన్ పూదరి రమేష్ తెలిపారు. తొమ్మిది గ్రాములు మిశ్రమ బంగారం, 1,050 గ్రాముల మిశ్రమ వెండి భక్తులు స్వామి వారికి కానుకగా వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం రాజమౌళి, ఆలయ ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్, రాజిరెడ్డి, శ్రీను, రవి, రాయకోటయ్య, అర్చకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మెట్‌పల్లి ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ శివారులోని శ్రీచక్ర స్పేస్ స్కూల్‌లో పాఠశాల ఫౌండర్ చైర్మన్ సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి జయంతిని నిర్వహించారు. ఇటీవల స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడల్లో భాగస్వామ్యమై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కోరుట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రోత్సవాల కరపత్రంతో పాటు ఆహ్వాన పత్రికను పద్మశాలి సంఘ నాయకులు శనివారం ఆవిష్కరించారు. పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ప్రారంభం

ధర్మపురి, సెప్టెంబరు 20: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాత గురునాథం ప్రణీత్, వృంద టెక్నాలజీస్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ రాంనర్సింహారెడ్డి శనివారం ప్రారంభించారు. ఎస్ఐ ఉదయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం పెండ్యాల మహేందర్, టీచర్లు పాల్గొన్నారు.

'పెన్షన్ల పెంపు హామీని విస్మరించిన ప్రభుత్వం'



సంగెం గ్రామంలో నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ల పెంపు విషయం మరిచిందని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్ ఆరోపించారు. శనివారం మండలంలోని సంగెం, నాగులపేట, వెంకటాపూర్ గ్రామాలలో గ్రామ పంచాయితీల వద్ద ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ నాయకులు నిరసన ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘ నాయకులు ఎంఆర్‌పీఎస్ నాయకులు ఈడగోటి రాంబాబు, గట్ల ఎంకమ్మ, మారు మమత, తుదిగెని వజ్ర, తోట ఎంకమ్మ, తుదిగెలని రాజలింగు, మరు దెవక్క, కాగింగుల రాజు, గంగారాం, సంగయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

●**జగిత్యాలరూరల్:** చేయూత పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి, హన్మాజీపేట,పొరండ్ల, బాలపల్లి గ్రామపంచాయితీలను శనివారం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం ఆధ్వర్యంలో పెన్షన్ దారులు ముట్టడించారు. కార్యక్రమంలో మల్లేశం, అంజయ్య, నర్సయ్య, గంగారాం, లక్ష్మణ్, లక్ష్మీ, పద్మ, చేయూత పెన్షన్‌దారులు, వృద్దులు, బీడీకార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

●**ధర్మపురి:** నూతన పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ ధర్మపురి మున్సిపల్, మండలంలోని పలు గ్రామపంచాయితీ కార్యాలయాలు ఎదుట ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్మపురి మున్సిపల్, పెద్దనక్కలపేట, తిమ్మాపూర్, బూరుగుపల్లె, రాయపట్నం కార్యాలయాల్లో గ్రామపంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ ధర్మపురి మండల అధ్యక్షులు చందోళి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పులి ప్రేమిత్, వీహెచ్‌పీఎస్ అధ్యక్షులు మహేష్, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు పారుపెల్లి రాజమల్లయ్య, రాయిల్ల రవికుమార్ పాల్గొన్నారు.

●**కొడిమ్యాల:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ పెన్షన్ పెంచాలని కోరుతూ చేయూత పెన్షన్ దారులతో కలిసి ముట్టడించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీవర్ధన్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు స్వామి, డైరెక్టర్ ఆనందం, బీజేపీ నాయకుడు బోగ రాకేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అరుణ్, మహేష్, లక్ష్మన్, శేఖర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

●**మల్లాపూర్:** ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్లను వెంటనే పెంచి అందజేయాలని మండలంలోని నడికుడ గ్రామంలోని పెన్షన్‌దారులు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అప్పం చిన్నారెడ్డి, వికలాంగుల గ్రామ అధ్యక్షుడు మెట్టు అశోక్, సభ్యులు బండమీది వెంకటేష్, పద్మ పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి



జాబితాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో మమత

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చిన్నారులకు పోషకాహారం అందించాలని జగిత్యాల సీడీపీఓ మమత అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 సంవత్సరాలు దాటిన చిన్నారులు అపార్ ఐడి లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జగిత్యాల సీడీపీఓ మమత అన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా అపార్ ఐడీకార్డుపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణమాసంపై ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు

●**వెల్గటూర్:** పిల్లల ఎదుగుదలకు, బాలింతలకు, తల్లులకు పౌష్టికాహారం అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అండాళు అన్నారు. శనివారం వెల్గటూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీప్రియ, ఏఎన్ఎం జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

●**కొడిమ్యాల:** మండలంలోని చెప్యాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తినటం వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. అనంతరం పౌష్టిక ఆహారం అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.